ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 27.03.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో 12వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభిస్తుంది.
2. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా నూతన ఆవిష్కరణలు దేశ భవిష్యత్ ను నిర్ణయిస్తాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ఉద్ఘాటించారు.
3. వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికాలు చురుగ్గా చర్చలు జరుపుతున్నాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి గౌహటిలో జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

---------------------

**MORN. COAL-AUCTION**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో 12వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభిస్తుంది. వేలం వేయనున్న గనుల్లో 13 బొగ్గు గనులు పూర్తిగా అన్వేశించినవి ఉండగా, మరో 12 పాక్షికంగా గుర్తించినవి ఉన్నాయి. ఈ బొగ్గు

గనుల ద్వారా ఇంధన, పారిశ్రామికాభివృద్ధిలో, అలాగే తక్షణ అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. ఈ బొగ్గు గనుల వేలం దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

---------------------------

**REV NEW RS-BANKING LAWS**

బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024 కు పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ బిల్లును లోక్‌సభ ఇప్పటికే ఆమోదించగా, రాజ్య సభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లు 1934 భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం, 1949 బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1955 భారతీయ స్టేట్ బ్యాంక్ చట్టం, 1970 బ్యాంకింగ్ కంపెనీల చట్టం, 1980 బ్యాంకింగ్ కంపెనీల చట్టాల సవరణను ప్రతిపాదించింది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... దేశంలో బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంస్కరణలను చేపట్టిందని అన్నారు. గతేడాది ప్రభుత్వరంగ బ్యాంకులు ఎన్నడూ లేని విధంగా 1.41 లక్షల కోట్ల రూపాయల నికర లాభాన్ని నమోదు చేశాయని మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచి, బ్యాంకింగ్‌ను ప్రతి పౌరుడికి చేరువ చేసి, బ్యాంకింగ్ సేవలను అందిస్తోందని మంత్రి అన్నారు. ఇప్పటివరకు 55 కోట్లకు పైగా జన్-ధన్ ఖాతాలు తెరవగా, వాటిలో 55 శాతానికి పైగా ఖాతాలు మహిళలవేనని, 66 శాతానికి పైగా ఖాతాలు గ్రామీణ, సెమీ అర్బన్ బ్యాంక్ శాఖలలో ఉన్నాయని నిర్మలా సీతారామన్ తెలియజేశారు.

**NSD**

---------------------------

**GOYAL-IPR AWARDS**

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా నూతన ఆవిష్కరణలు దేశ భవిష్యత్ ను నిర్ణయిస్తాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ఉద్ఘాటించారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 2024 జాతీయ మేధో సంపత్తి (IP) అవార్డుల సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశోధన, అభివృద్ధి, వినూత్న ఉత్పత్తులు, వస్తువులు, సేవలపై దృష్టి పెట్టకుండా నేడు ప్రపంచంలోని ఏ దేశమూ అభివృద్ధి చెందిన దేశంగా చెప్పుకోలేదని మంత్రి అన్నారు. యువత భాగస్వామ్యంతో వినూత్న పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని మంత్రి ప్రోత్సహించారు. భారత్ ప్రపంచంలో ఆవిష్కర్తల దేశంగా గుర్తింపు పొందేలా పరిశోధన, అభివృద్ధిలో మరిన్ని పరిశ్రమలు పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశం ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో STEM గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే యువత మేధో సంపత్తి రంగంలో చేరాలని పియూష్ గోయల్ కోరారు.

**NSD**

---------------------------

**LS - FAKE NEWS**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ గత మూడేళ్లలో 1500 లకి పైగా నకిలీ వార్తలను గుర్తించిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ మంత్రి... ఇప్పటివరకు 72 వేలకు పైగా ప్రశ్నలు వచ్చాయని అన్నారు. పత్రికా సమాచార

సంస్థ కు చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్, వాస్తవాలను తనిఖీ చేసి, సరైన సమాచారాన్ని దాని సామాజిక మాధ్యమ హ్యాండిల్స్ లో పోస్ట్ చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన నకిలీ వార్తలు, తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టడానికి 2019 లో ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి వార్తలపై ప్రజలు తమ ఫిర్యాదులను, అభ్యర్థనలను 8799711259 వాట్సాప్ సెంబర్ కు గానీ, పిఐబి ఫ్యాక్ట్ చెక్ యూనిట్ వెబ్‌సైట్ కు గానీ పంపవచ్చని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

---------------------------

**BIHAR NCW**

దేశంలోని ప్రతి జిల్లాలో ప్రి-మారిటల్ కౌన్సెలింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ బీహార్ లో తెలిపారు. ఇప్పటివరకు 11 రాష్ట్రాల్లో 23 కేంద్రాలు ప్రారంభించినట్లు రహత్కర్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------------

**S JAISHANKAR- US TRADE**

వాణిజ్యం ఒప్పందంపై భారత్, అమెరికాలు చాలా చురుగ్గా చర్చలు జరుపుతున్నాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. న్యూ ఢిల్లీ కూడా అమెరికాతో తన ఇంధన సంబంధాలను పెంపొందించుకోవాలని చూస్తోందని, భారత్ దీర్ఘకాలిక అభివృద్ధికి సుస్థిరమైన ఇంధన వాతావరణం ఉండేలా చూడాలని అన్నారు. నిన్న న్యూఢిల్లీలో థింక్-ట్యాంక్ ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, వాణిజ్యంపై తాము చాలా బహిరంగంగా చర్చించామని, ఈ ఏడాది చివరి నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఫలితంగా ఇది జరిగిందని జైశంకర్ అన్నారు.

**NSD**

----------------------------

**MORN. MCA-WEBINAR**

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు పిఎం ఇంటర్న్షిప్ పథకం కోసం అభ్యర్థి ఓపెన్ హౌస్ ను నిర్వహించనుంది. మంత్రిత్వ శాఖ తన మునుపటి సెషన్ ల విజయాల ఆధారంగా ఈ కార్యక్రమాన్ని దృశ్య మాధ్యమంలో నిర్వహిస్తుంది. ఈ

చర్చా వేదికలో పాల్గొని దరఖాస్తుదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

**NSD**

---------------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈనెల 30వ తేదిన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 120వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

---------------------------

**KHELO INDIA - CLOSING CEREMONY**

ఢిల్లీలో జరుగుతున్న ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025 ముగింపు వేడుకలు ఈ రోజు సాయంత్రం జరగనున్నాయి. భారత క్రీడా సంస్థ నిర్వహిస్తున్న ఈ వేడుకలకు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే హాజరవుతారు. ఖేలో ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహిస్తున్న పారా గేమ్స్,

ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ నైపుణ్యాలను ఉన్నత స్థాయిలో ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాయి. ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పారా ఆర్చరీ, పారా అథ్లెటిక్స్, పారా బ్యాడ్మింటన్, పారా పవర్‌లిఫ్టింగ్, పారా షూటింగ్, పారా టేబుల్ టెన్నిస్ వంటి ఆరు క్రీడలలో 1,300 మందికి పైగా పారా-అథ్లెట్లు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**MORN. IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి గౌహటిలో జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో బాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 17.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. క్వింటన్ డి కాక్ 97 పరుగులు చేసి, కెకెఆర్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈరోజు హైదరాబాద్‌లో జరగనున్న మ్యాచ్ లో పోటీ పడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**EVE. IMD-WEATHER**

జమ్మూ కాశ్మీర్‌లో ఈరోజు హిమపాతంతో పాటు, భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో, అరుణాచల్ ప్రదేశ్ లో రేపు, ఎల్లుండి ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. లద్దాక్ లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలోని వివిధ ప్రాంతాలలో రాబోయే రెండు రోజుల్లో వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------

**SANJIO::HC EPP**
**26.03.2025**
**REV NEW RS-BANKING LAWS**

Parliament has passed the Banking Laws (Amendment) Bill 2024 with the Rajya Sabha approving it today. The Lok Sabha has already passed the bill. The bill seeks to amend the Reserve Bank of India Act 1934, the Banking Regulation Act 1949, the State Bank of India Act 1955, the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act 1970 and the Banking Companies (Acquisition and Transfer of Undertaking)

Act 1980. The Bill seeks to increase the option for nominees per bank account to four, from existing one. The bill also proposes to redefine substantial interest for directorships, which could increase to two crore rupees instead of the current limit of five lakh rupees. The Bill empowers banks to decide the remuneration of their auditors.

Replying to a debate, Union Finance Minister Nirmala Sitharaman said government has undertaken several reforms to strengthen banking sector in the country. She said, in 2014 the bank are under stress and when the Narendra Modi government came to power it took steps and put in place a robust banking governance framework so that the financial condition of banks remains strong. **She said that the public sector banks have recorded highest ever net profit of 1.41 lakh crore rupees in the last year.She added that the government has deepened financial inclusion , took banking to the last citizen and ensured citizen centric banking services. Ms Sithraman further informed that over 55 crore Jan- Dhan accounts have been opened so far and of them over of 55 percent accounts are of women. Quoting 2023 Global Partnership for Financial Inclusion report, the Finance Minister said that that by leveraging Digital Public Infrastructure , India achieved over 80 percent bank account penetration. She said, it is a journey that would have otherwise taken 47 years through traditional means.**

**Mrs Sitharaman said, Non-Performing Assets - NPAs of banks have reduced drastically and the government is committed to take stringent recovery action against willful defaulters. Finance Minister said that the Enforcement Directorate has successfully restored properties worth 22 thousand 280 crore rupees to the victims or rightful claimants. She further informed that during the last five years, the Directorate of Enforcement has taken up around 912 cases related to bank frauds, including those pertaining to willful default . She said, in these cases, nearly 44 thousand 204 crore rupees of proceeds of crime have been attached or seized.**

**She said, under Fugitive Economic Offenders Act, action has also been taken against economic offenders who fled abroad. She added that till December last year , nine individuals have been declared as Fugitive Economic Offenders and assets worth around 750 crore rupees have been confiscated. Ms Sitharaman said that**

**action is going on relentlessly against the defaulters.**

Earlier, initiating the discussion on the Bill, Shaktisinh Gohil of Congress said that it was the Congress government under nationalization of banks took place. He said, in the bill, the government has proposed an amendment to increase the tenure director in Cooperative Bank from eight years to 10 years. Arun Singh of BJP said that the banking system is the backbone of the country's economy and this Legislation is intended to improve governance in the system. He said, since the Narendra Modi government took over, it focused on financial inclusion and provided banking facilities in the remotest parts of the country. He said, currently there are  54 core bank accounts operational in the country and  the account holders are provided with accidental insurance and RuPay Card facility. The BJP leader added that the legislation will streamline financial reporting.

Participating in the discussion, K R N Rajesh Kumar of DMK lauded the Tamil Nadu government saying it has brought a separate budget for farmers and also launched various welfare schemes for them. Raghav Chadha of Aam Aadmi Party said that 50 per cent of rural India is still away from the banking system and 30 per cent of rural households are still unbanked. He said, incidents of Cyber fraud and digital arrest have increased in the country and last year two lakh 92 thousand such cases were reported. Mr Chadha also talked about hidden charges levied by the banks. Participating in the discussion, M. Thambi Durai of AIADMK accused the DMK government of not fulfilling the promises made to farmers and the students.  Saket Gokhle of TMC has said that today, bank deposits have gone down, bank loans have gone up. He also claimed that unsecured loans in the country have increased. Later after completing the business, the Deputy Chairman of the Rajya Sabha Harivansh adjourned for the day.**<><>**

**ANAND/DIPENDRA/MAIL/1947 HRS**

**PARAS** **MP-I**

**27.03.2025**

**S JAISHANKAR- US TRADE**

External Affairs Minister S Jaishankar has said, India and the US are holding very active and intense discussions on trade. He added that New

Delhi is also looking at boosting its energy ties with the US and making sure that there's a stable, reasonable, predictable energy environment that is something crucial to India's long-term growth and development. In an interactive session hosted by think-tank Asia Society in New Delhi yesterday, Dr. S Jaishankar said that on trade, they had a very open discussion and it is the result of the decision by Prime Minister Narendra Modi and US President Trump to have a bilateral trade agreement by fall this year. Brendan Lynch, the assistant US trade representative for South and Central Asia, is currently on a five-day visit to India from Tuesday. On strategic ties with the US, Dr. S Jaishankar said, New Delhi is certainly expecting a more substantial and higher quality defence relationship under the Trump administration. He also talked about India's ongoing discussions for separate free trade pacts with the European Union and the United Kingdom. He said, these agreements are very serious and they are quite advanced.

**SANYUKTA/PTI/0623**

**SANJIO::MEENU EP-1 26.03.2025**

**BIHAR NCW**

The National Commission for Women today said it will open a Premarital Counseling Centre in every district in the country as a new initiative. Talking to media in Patna, Chairperson of NCW, Vijaya Rahatkar said this is the new initiative of the Commission launched on this year International Women's Day.She said in 11 states so far 23 such Centres have been opened. The Chairperson said these counseling centres will be opened at government spaces and it will be operated under the supervision of district or municipal bodies.

**DHARMENDRA / PATNA/MAIL/1947HRS.**

**PARAS MP-II 27.03.2025**

**KHELO INDIA - CLOSING CEREMONY**

The Khelo India Para Games 2025 is set to conclude with a grand closing ceremony this evening, marking the culmination of an inspiring and action-packed sporting event. Organized by the Sports Authority of India,

the ceremony will be graced by Minister of State for Youth Affairs and Sports, Raksha Nikhil Khadse.

As a key initiative under the Khelo India mission, the Para Games have provided a vital platform for talented athletes to showcase their skills at an elite level. The eight-day championship witnessed participation from more than 1,300 para-athletes competing across six sports, including Para Archery, Para Athletics, Para Badminton, Para Powerlifting, Para Shooting, and Para Table Tennis.

**<><><> CB/ABHISHEK/0413 HRS**

**PARAS MP-II**

**27.03.2025**

**MORN. IPL CRICKET**

In the IPL T20 Cricket, Kolkata Knight Riders defeated Rajasthan Royals by 8 wickets at Guwahati last night. Kolkata Knight Riders surpassed the target of 152 runs scoring 153 runs for two wickets in only 17.3 overs. Quinton de Kock struck a magnificent 97 not out from 61 balls anchoring KKR's chase to perfection.

Earlier, Rajasthan Royals had posted 151 runs for the loss of nine wickets in stipulated 20 overs. Kolkata Knight Riders had won the toss and opted to field.

Sunrisers Hyderabad will clash with Lucknow Super Giants at Hyderabad today. The match will begin at 7:30 PM.

**<><><>NET/CB/0343 HRS**

**PARAS MP-I**

**27-03-2025**

**MORN. COAL-AUCTION**

Ministry of Coal will launch the 12th tranche of commercial coal mine auctions in New Delhi today. Among the offered mines, 13 coal mines are fully explored, while 12 are partially explored, providing opportunities for both immediate and future development. The 12th tranche of commercial coal mine auctions aims to attract significant interest from domestic and international investors, reinforcing India’s commitment to self-reliance in energy and industrial growth.

**<><><> CB/PRIYA/0331 HRS**

**PARAS** **MP-I**
**27.03.2025**

**MORN. MCA-WEBINAR**

The Ministry of Corporate Affairs (MCA) will host a virtual candidate open house today for the PM Internship Scheme, building on the success of its previous sessions. The interactive forum will offer invaluable insights and real-time answers to applicants' most pressing questions. A panel of experts, including the MCA senior officials, the project management team for policy and procedural concerns, and technical specialists, will give real-time answers to applicants' queries. Held on a weekly basis, these open houses serve as a crucial touchpoint for aspirants navigating the application process. <><><>

**CB/PRIYA/0435 HRS**

**SANJIO** **EP-I**
**26.03.2025**

**GOYAL-IPR AWARDS**

Union Commerce and Industry Minister Piyush Goyal today emphasized that innovation will decide and determine the fate of India as the country work towards a Vikshit Bharat. Addressing the gathering at the National Intellectual Property (IP) Awards 2024 in New Delhi. The Minister saids no country in the world today can claim to be a developed nation without a focus on research and development, innovative products, and goods and services. Mr. Goyal encouraged on building an innovative ecosystem with the participation of youngsters. He called for more and more industries to participate in research and development so that India gets recognized in the world as the nation of innovators. The minister further highlighted that India is producing the highest number of STEM graduates in the world and urged young people to join the field of intellectual property.The Intellectual Property Awards recognize and reward individuals, institutions, and enterprises that have significantly contributed to strengthening the IP ecosystem in India. <><><>

**PRIYA/2102 HRS**

**SANJIO::HC EPP**
**26.03.2025**
**LS - FAKE NEWS**

A Fact Check Unit of the Central government has identified more than one thousand 500 fake news in the last three years. In a written reply to a question in Lok Sabha, Information and Broadcasting Minister Ashwini Ashwini Vaishnaw said, more than 72 thousand queries have been received. He said, the Fact Check Unit of the Press Information Bureau, posts the fact checked and correct information on its social media handles. He said, the fact check Unit was set up in 2019 with the objective to counter dissemination of fake news and misinformation pertaining to the government. The Minister said, People can send their complaints and fact check requests regarding news items circulating on matters pertaining to the government through the WhatsApp Hotline - 8799711259 and the website of PIB Fact Check Unit.<><>

**DIPENDRA/ANAND/ mail/ 2013 hrs**

**SANJIO EP-I**
**26.03.2025**
**EVE. IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast isolated heavy rainfall and snowfall in Jammu and Kashmir till tomorrow. Heavy rainfall accompanied by thunderstorms is also expected in Himachal Pradesh, Uttarakhand, and some parts of Punjab tomorrow. Light to moderate rainfall will continue in Ladakh as well. The IMD has also predicted heavy rainfall over Arunachal Pradesh on Friday and Saturday.

It said, hot and humid weather conditions will prevail in isolated areas of Tamil Nadu, Puducherry, Coastal Andhra Pradesh, and Yanam over the next three days.

According to the IMD, maximum temperatures are expected to rise gradually by two to three degrees Celsius over the plains of Northwest India during the next two days and then fall by three to five degrees Celsius thereafter. Odisha is expected to witness a heatwave on the 29th and 30th of this month.

**<><>PALLAVI/1949 HRS**